# నెల్లూరు నలుచెరగుల్లో

— విమర్శకుడు —

### జిల్లాజడ్జి

పి. యన్. రామస్వామిగారికి రెండు మాసాల సెలవు మంజూరైందట. వీరికిబదులు బెజవాడలో సబ్ జడ్జిగా వున్న మైశ్శ్రీ. వై. సుబ్బారావుగారు వస్తారని తెలుస్తున్నది.

రామస్వామిగారు గ్రామాల్లో పార్టీలకు హదిలె త్తించిన సేవకు. మోహనమ్మకు గర్భంరాకుండా కాపాడిన బొదిశ్యాపకి. ప్రజల సివిల్ హక్కులను-అంటే సివిల్ లిబర్టీసును కాపాడిన ధర్మకీకు మా ధన్యవాదాలు—

"అవిప్రోత్తము వత్రవంతిరసి
ధంబై విశ్వలంబైన వ
ద్యానం దానం మెత్తనైబోలిని కోరం
దన్ని సెరాలహమై.
గ్రామంబై. దృఢదారుమై. వరుణవృక్షంబై,
ఫలప్రాయమై,
షామై. తన్మకరందమై. సరిగనంతిగా
సీక్కిడకాబల్పనై."

### మోహనమ్మ కేసు

మొత్తూరు మేజిస్ట్రేటుకేసు 28 తేదికి వాయిదా—సబ్ జడ్జి కోర్టులో మోహనమ్మ అక్కగారు వివాహం రద్దుకు. మోహనమ్మను గార్డియగా అయిన తన స్వాధీనంలో వుంచమని తెచ్చినదావాలో ప్రతివాదుల పిటీషనుపై మోచర్ల కవిగారిని కమీషనర్ గా నియమించారు ఆస్తి ఏమున్నదో పరిశీలించుటకు.

### మంత్రి సీతారామిరెడ్డిరాక

పరిశ్రమల మంత్రి సీతారామిరెడ్డిగారు 10 రాత్రి గూడూరు వచ్చేసి. 11 ఉ॥ 10 నిం॥ ల క్రిందట నష్టజాతకుడు కుదున్ సాహెబ్ గారిచే ప్రారంభించబడి. నేటి అదృష్టజాతకుడు కృష్ణామైనింగ కంపెనీవారిచే నడపబడుచున్న షామైనును దర్శించారు. హైస్కూలును చూచారు. నడుస్తున్న పింగాణీ ఫ్యాక్టరీని వీక్షించారు. బెజవాడ రామచంద్రారెడ్డిగారి ఆధ్వర్యాన జరిగిన మద్రాసు మైకాసంఘం వార్షికోత్సవంలో ఉపన్యసించారు.

ఫర్మార్ స్టేషన్ — అంటే మైకావిద్యుచ్ఛక్తి కేంద్రం నెల్లూరులో స్థాపించుటకు ఆర్థిక మంత్రి మీ గోపాలరెడ్డి కాంక్షను చేశారని. —(అంటే, ప్రభుత్వమనే అర్థమేలేంటి।) మైకాగమంకు గూడా నష్టయిరాగందని (విద్యుచ్ఛక్తి ఇక్కడనుండి కడప వగైరా 3 జిల్లాలకు వస్తాయి బొతుందట, షుమారు ఆరకోటికిపైన్నె ఖర్చుగావచ్చు.) గూడూరులో సింగాణీ ఉత్పత్తేగాక, గ్లాసుఫ్యాక్టరీనూడా నిర్మించబడునని ఉపన్యాసంలో, చెప్పిరి

సాయంత్రం టీపార్టీ అనంతరం రెడ్డిగారు కారులో మద్రాసు వెళ్ళిరి

ఒకమాట:— యీ ఫర్మార్ స్టేషను యిదివరకే తాను నిర్మించినట్లు మా రాఘవయ్యగారి లిస్టులో వున్నది చూడబోతే యీనాడు కాంక్షనైనట్లు తెలుస్తున్నది అంటే ఆనాడు ప్రపోజల్ లో అనగా సంకల్పంలో వుండినదనీ, ఈనాడు కాంక్షనైంది కాబట్టి రూపం ధరించబోతున్నదనీ అర్థము కాబోలు?

### పెన్నకు వంతెన

స్వాతాహౌ పునుపేట నవ్వులవీరికి సరిగ్గా బోడిగాడితోట మీదుగా పెటికి బ్రిడ్జి నిర్మిస్తారని తెలుస్తున్నది. ఆ ప్రాంతమున ఏళ్లో సమీపంలోనే గట్టరాయి వున్నదట

ఇది ఏ ల మై తే బ్రాహ్మణప్రాణయామం మాదిరి చుట్టు తిరగవలసి యుంటుంది. ఏదోవకటి. కాంపారణం లేకుండా జరిగితే అంతేదాలు

వీలుంటే రంగనాయకుల పాదసాన్నిధ్యానంపి నిర్మించేస్తే చూడండి।

### ఎ. డి. రెడ్డి రాక

మైకావ్యాపారం ఎ. డి. రెడ్డి (డాక్టర్ ఎ. డి. రెడ్డి కాదండోయ్ — పెళ్ళకూరు గడగడ రామిరెడ్డిగారు) గారు యీవారం యింగ్లాండునుంచి సురక్షితంగా వచ్చారట. వైదేశిక విశేషాలు — వివరాలు తర్వాత.

### ఆర్థిక మాంద్యం

నిన్న ఎక్కడచూచినా డబ్బు దొర్లాడింది. యీనాడు డబ్బుకున్న గిరాకి చెప్పశక్యంగాదు. 1-0-0. 1-4-0, 1-8-0 వరకు గూడా వడ్డీ పెరిగిపోయింది దేశమంతటికి వచ్చిన ఆర్థికమాంద్యం కంటే యీజిల్లాలో ఎక్కువ కనుపించడానికి కారణాలు కనపడుతున్నవి. (1) మైకావ్యాపారస్తుల సరుకు యింగ్లండులో కోటికి పైన వున్నా అమ్మకం మాంద్య మయింది, దాన్ని నమ్మి బ్యాంకుల్లో మైకావ్యాపారస్తులు తీసిన 70, 80 లక్షల డబ్బు వెంటనే చెల్లించవలసివచ్చింది. (2) కోడెల వ్యాపారంలో యీ సంవత్సరం ఎక్కువ ఆదాయాలు వచ్చినందున ఒకటికి రెండు పర్యాయములు వ్యాపారాలుసాగినవి. లక్షలాది డబ్బు దార్వాడప్రాంతంలో ఒర్పిపోయివున్నది. (3) వ్యాపారస్తులు 8, 9 లక్షలదాకా లారీలక్రింద పెట్టుబడి పెట్టియున్నారు. (4) సరకులు బ్లాక్ మార్కెట్ లో అమ్మవచ్చునేకారణంతో ఎక్కువ మొత్తాలు పెట్టికొని నిలువ చేసివున్నారు. యీ కారణాల్తో యీ జిల్లాలో ప్రత్యేకంగా డబ్బుకు కరువు ఏర్పడినట్లు వూహించవచ్చును.

భగవదనుగ్రహంవల్ల ధాన్యంధర కంట్రోలులో వున్నందువల్ల రైతులు కొంతవరకు బ్రతికారు. లేకపోతే ఈపాటి నానా అవస్థలపాలు గావల్సివచ్చేది. యింతటనైనా రైతులు జాగ్రత్తగా వుండవలసి వుంటుంది.

## అవీ—ఇవీ

కజ్జులనుగూర్చి యం. ఎల్. సి. బెజూరు సుబ్బరామిరెడ్డిగారిని అడుగగా మొన్న సీతారామిరెడ్డిగారితోగూడా మాట్లాడానని. 11 తేదిననే గూడూరునుంచి పెలిగ్రాంగూడా యిచ్చానని కొన్ని వరములకు అర్జీలిచ్చివున్నట్లున్నా. వారు తెగగొడుతున్నారని, త్వరలోనే లారీలలో పంపేట్టు తనకు తెలిసిందని చెప్పారు. యీకజ్జులు, పొరలకుగా రైతాంగం పడేబాధ వర్ణనాతీతం. ఒక కజ్జు రు 2-8-0 లకు కొన్నానని సిద్దారెడ్డి వెంకటసుబ్బారెడ్డిగారు చెప్పారు. 300 ఎకరాలు సాగుబడి చెయ్యవలసిన ఆరైతు ఎన్నికజ్జులు యీవిధంగా కొని సాగుబడిచేస్తాడో చూడండి. అధికార్ల గ్రోమోర్ ఫుడ్ అని పాటలు పాడతారేగాని యిలాంటివి ముందుగా వ్రాసి తెప్పించే సమర్థత కనపడదు. అ ఊ అంటే మీమంత్రులేగదా, మమ్మేలేం చెయ్యమంటారని ప్రతిదానికి మంత్రుల నెత్తినతోసి వాళ్ళను ప్రజాద్వేషులుగా చేయడానికి చూస్తుంటారు. యీ దురలవాటును అధికార్లకు మాన్పిస్తే బాగుంటుంది.

• • •

పాటూరు రెండవకారు విషయంలో విషయం అధికార్లకు తెలుపుకోవలెను..

• • •

కృష్ణా మైనింగ్ కంపెనీ ప్రొప్రయిటరు గోగినేని వెంకటసుబ్బయ్యగారు, తనతండ్రిగారైన స్వర్గీయ గోగినేని పిచ్చయ్యగారి పేరుతో తన స్వగ్రామమగు మాసికొండలో హైస్కూలు స్థాపించారన్నవార్త ఎవరికి సంతోషం గలిగించదు! ఈ వార్త మా దువ్వూరు నారాయణరెడ్డిగారిని ఎంతవరకైనా ప్రోత్సహించి వున్నత విద్యకు శిక్ష పెట్టించగలదని మేము ఆశించడంలో తప్పేమున్నది!

• • •

బ్లాక్ మార్కెట్ దార్లకు యమధర్మరాజుగా పనిచేసి పెన్షన్ తీసుకొన్న గణపతినాయుడుగారు 200 జీతం, 100 బత్తా కారుతో దువ్వూరు నారాయణరెడ్డిగారి ఎస్టేటుమీద పెత్తందారుగా నియమించబడ్డారు.

యీ అనధికారవుసీట్లు ఎన్నిపనాలు పీరికి వంటబడతవో చూడవలసివున్నది.

• • •

దువ్వూరు చెర్లోపల్లెను కలిగిరిచెర్లోకి కలిపివేసినట్లున్నా, వంగల్లురైతులు ఆశేపించి కలెక్టర్ను చూస్తే విన్నపం చెయ్యమంటూ, ఎ. సి. సుబ్బారెడ్డి చేర్పించిందానని సమాధానం చెప్పినట్లు అక్కడి రైతులు వాడుకొంటున్నారట. తన ఏమర్శ ఎరుగనని ఎ. సి. సుబ్బారెడ్డిగారు చెప్తున్నారు.

మేము విచారించగా కలిగిరి చెరువుక్రింద పెంటవాయిక ఎక్కువైతే తోలిన ఒకమాట, దానితో నం తేలవని అనుమానిస్తున్నారు. నిజానిజాలు అప్రాంత రైతులకే తెలియాలి.

# ★ నెల్లూరుటపా ★

## మున్సిపాలిటీ

కలారిపాళెం, హరిజనవాడలో ఉండాలిమున్నంత మురుకు గానున్నది. సవాపేట చివరన ఇదుకూరు పేటకు తిరిగేరోడ్డు మరాం ఉండారిమురికిగుంట గూడా రంగనాయకులపేట కె. వి రామచార్యుల వారింటివద్ద గబ్బుగొడుతున్నది.

"కలదు కలందనెడు హెల్తాఫీసరు కలడో లేడో?" • • •

కలదుకలండు —

ఆహారపదార్థాల కల్తీ నిషేధప్రకారం నెల్లూరు మున్సిపాలిటీలో గత మూడు మాసాలలో యీక్రింద విధంగా చర్యలుచ్చుకొన్నట్లు హెల్త్ ఆఫీసరుగారు తెలుపుతున్నారు.

1. శాంపిల్ తీసుకున్నవి 50
2. కేసులు పెట్టినవి 33
3. శిక్షింపబడినవి. 23
4. జుల్మానావల్ల వసూలు రు 1085 లు.

• • •

రాజువీధివెంట అండర్గ్రౌండ్ డ్రైనేజి పనులు నడుస్తున్నాయి. ఆ పనులలో అవకతవకలు జరుగుతున్నాయి. కమీషనరుగారు పరిశీలించవలెను.

• • •

3/20, 3/16, 3/102, 3/181, 5/45, 1/18, 2/1, 3/123. పైలైట్లు వెలగడంలేదు. కమీషనరు గారు శ్రద్ధవహించాలి.

### హిందూ — ముస్లిం గలాటా

2 తేది రాత్రి వైటకమ్మరవీధిలో జరిగినటువంటి అబ్దుల్లాపేట కేసు సందర్భంలో యం. సి. యస్. త్రినవు కోదండరామయ్యను — కంపెనీదారు యం. జి. ప్రసాద్ను 11 తేది అరెస్టు చేశారు.

సదరు త్రినవుకు అరెస్టు చేసినప్పుడు. యం. సి. యస్. ను వదిలితే ఏంధర్మంగా వుంటుం దా అనుకున్నారు కాబోలు వాండ్లనుగూడా అరెస్టు చేయించారు సమవర్తియగు భగవంతుడు.

దేవుడుగూడా ఎంత టాక్టిక్సు నేర్చాడండీ!!

• • •

12 తేది నుండి సదరు జన్నుల అంగళ్ళు మామూలుగానే తెరుస్తున్నారు. నమ్మేకు పైకి కారణ లెన్ని చెప్పినా, సదరు కంపెనీదారులకు విచ్చి పెట్టకుండా, యం. సి. యస్. ను రాజీపరచినప్పుడు అంతమాత్రం సదరు యావర్తించ అలిగడం తప్పా?

అయితే యజమానిమీద విశ్వాసమున్నది కాబట్టి అది పోలయటకివారి వ్యవహారంగా వర్తకులున్నారు.

• • •

వార్తుఆర్కాట్ నుండివచ్చిన 64 మంది రిజర్వు పోలీసులు 12 తేది వైలెక్కారు—

• • •

12 తేది రాత్రి పత్తేకాన్పేటలో షేక్ దాదు మియ్యా గడ్డివామిని హిందూ కొరివిదయ్యం కాలో చా? కాల్చిందట.

మనుష్యులమీద భావేదింపైనా ఉన్నారనేవారి ప్రకారం అర్థముంటే వుండవచ్చునేమో. నోరు లేని పశువుల నోటికాడగడ్డిమీద ఏమిద్వేషముండి?

ఎంత దయ్యమైతే మాత్రం మానవహృదయం వుండవద్దా?

13 తేది రాత్రి ముస్లిం దయ్యాలు గోరీలనుంచి లేచివచ్చి రాళ్ళువేసినవని హిందూ ప్రజలబోర్డు (ముస్లిం గోరీల్లోనుండి వచ్చేవి మస్తానయ్యలుగాని, దెయ్యాలు కావురా! పిల్లకాయలకు పేర్లు పెట్టుకొంటే అవి కాదు కిస్తుని) మనేమాట అసలు ముస్లిం దయ్యాలు ఏలాంగా రాళ్ళువేసినవా?

• • •

'హిందూ - ముస్లిం గలాటా సందర్భంలో రాఘవయ్య అనేకు ఓటువ్వని 70—80 మంది హిందువుల పేర్లుయిచ్చారట పోలీసులకు.' అని గతవారం ప్రకటించబడ్డది—

తర్వాత రాఘవయ్యగారు మా ఆఫీసుకు వచ్చి అయ్యో, మొర్రో, నేనెరిగనే ఎరగను అదివరకు శుద్ధ పైపై అబద్ధము అనిచెప్పిపోయినారు.

వీరారెడ్డిగా ప్రంకురోడ్డులో అరెస్టులయిన హిందువులు పోలీసు లాకప్లో వుండగా రాఘవయ్యగారు పగలు 2 గం॥ లకు పోలీసుస్టేషనుకు వచ్చి రాత్రి 8 గం॥ ల వరకు అక్కడనే వుండినారట. పేర్లు యిచ్చింది ఏలమేనట. ఆ పేర్లలో రేబూరు — రేచి రెడ్డి రామచంద్రారెడ్డి. కొత్తపాళెం — ముంగమూరి వెంకురెడ్డి. నెల్లూరు — ఏ. సి. తమ్ముడు వెంకురెడ్డి గార్ల పేర్లుగూడా వుండినవనీ రాముకివిన్నామనీ ఆ అరెస్టయిన హిందువులు చెపుతున్నారు.

ఈ విషయాన్ని గూర్చి పోలీసులను అడగడం బాగులేదు. అది ఒకవేళనిజమైనా వాళ్లుచెప్పగూడదు గదా, కావున చెప్పరు. వారినడిగి మాత్రం ఏంలాభం!

ఈ మాటను యింతటితో డ్రాప్ చేసుకోవడం సముచితమేమో?

• • •

ఎక్కడనో వెయ్యిమైళ్ళ దూరాన పాకిస్తాన్లో స్వార్థపరుల ప్రేరణచే చెలరేగిన విచ్చుమతావేశాలకి ఇక్కడ మనకు తగాదాపెట్టుకోవలెనా ఆలోచించండి!

ఒకవీధి, ఒకగాలి, ఒకమట్టితోనేగాక అన్నిటా సోదరభావంతో మెలగవలసిన మనకెందుకీదుర్గతి?

వెనక ఎంతపవిత్రభావంతో మెలిగామో చూడండి. అయ్యనకోట పార్థసారథి శెట్టిగారు వ్రాసిన శుద్ధాంధ్ర హరిశ్చంద్ర ప్రబంధంలో షిఫ్గసాహెబును ప్రస్తుతించిన పద్యం వినండి.

"........నెల్లూరితెలుంగు సత్కవిసియుగుగొల్చెదర షిఫ్గసాహెబ్" అన్నారు.

ఎన్ని హాజరత్తయ్యలు, ఎన్ని మస్తానం ఎన్నిమస్తానమ్మంపేర్లు పెట్టుకున్నామో లెక్కించారు వాళ్లదేముశ్చే మాపేర్లన్నీ మార్చివేయ అని అడిగితే యివ్వగలమా చెప్పండి!

ముస్లిం సోదరులకొక విజ్ఞప్తి:—

మీరు హిందూ దేవుళ్ళను కొలవకపోయినా, పేర్లు పెట్టుకోకపోయినా, హిందూ పండుగలలో పాల్గొనకపోయినా, చాదస్తపుహిందువులేమో సమానధర్మ ప్రతిపత్తితోనేగాకుండా, అధికవ్యామోహప్రేమాదరణలతోనే ముస్లిందేవుళ్ళను, ముస్లిములను ప్రేమించినారు. ఈనాడు దీన్ని విధ్వంసం చేయదమేనా ఆధునిక ముస్లిం యువకులపని—

అన్సారీసాహెబ్! యువకులకు సోదరత్వం బోధించవయ్యా!

144 సెక్షన్ యీ దినంతో ఆఖరు.

### అవీ—ఇవీ

ఆదే వెన్నెలంటి రాఘవయ్యగారి వీధిలో. అదే నేషనల్ఫ్లాగ్ ప్రవేశోత్సవం. అదే 13 తేదీన. అదే కలెక్టరువల్ల జరుపబడింది. యీనాటికి సత్యబలం సమకూడిందన్నమాట. యీనందోత్సవ సమయములో శ్రీ కస్తూరిదేవి విద్యాలయానికిగూడా 280 బహూకరణం జరగడం సంతోషప్రదం. అభ్యుదయమౌను!

• • •

కరోడావీధిలో మసీదా, స్కూలా, అన్న వివాదం తీరిపోయింది. మసీదేనని ఒకముస్లిం వకీలుగూడా చెప్పినట్లు విన్నాము. గోరీలమిట్ట అనే పొరంబోకులో కొత్తమసీదుగా యిది ఏర్పడుతుంది కాబట్టి కట్టిన తర్వాత వివాదాలు రాకుండా ముందుగా జాగ్రత్త పడడం మంచిదని అధికార్లను హెచ్చరిస్తున్నాము.

• • •

కాకర్లవారివీధిలో కొన్నిపోస్టర్లు కనిపించినవి. అవి మతకలహాలను పెంచడానికిగూడా వుపకరిస్తవేమో పోలీసులు దృష్టిగిస్తే బాగుంటుంది.

• • •

అమెరికా అనువర్తి 'నానాటికి తీసికట్టు నాగంబొట్లు' అన్నట్లున్నది. సమర్థులు లేకపోవడం. ఉన్నవారిలో గూడా కక్షలు పెరగడం, ధనకాంక్ష హెచ్చుగావడం, యీ దుర్గుణాలు హెచ్చినవి. యివి లేకుండాజేసి పదిమందికి ఉపకరించే మార్గమెట్లానా అనేది యోచిస్తే బాగుంటుంది.

• • •

'ఎందరో మహానుభావులు' అన్నారు త్యాగయ్యగారు.

11 తేది ఎవరో కలువాయి రెడ్డి అట ఒక రిక్షాలంటియెక్కి ప్రొద్దస్తం సవారిజేసి, రిక్షా వాడిదగ్గర పైపెచ్చు 0-12-0 లు గూడా చేబదులు తీసుకొని, సాయంత్రం అడగబోతే తన్నబోయినాడట. చూడరా! రిక్షావారికంటే గతిమాలిన యీ పెద్దమనిషి తనం?

---

ప్రింటర్, పబ్లిషర్, మేనేజింగ్-ఎడిటర్ యూ. వి. గానూనాయుడు జమీన్ రైతు. నెల్లూరు.

## సంపాదక లేఖలు:

### ఆదివాసుల విచారణసంఘం

అయ్యా!

మద్రాసుప్రభుత్వం 'ఆదివాసులవిచారణకమిటీ'ని నియమించడం ఆమోదితం. ఆక్రమం కమిటీమెంబర్లు ఏజెన్సీజిల్లాలు పర్యటనచేసి అనేకవిషయాలు తెల్సుకొన్నారు. వివేకకు కావలసిన వస్తుసంగ్రహణం చేశారు. ప్రభుత్వానికి రిపోర్టుయివ్వడంగూడా జరిగింది. ఇలా.ఉన్నను, కొరవ జిల్లాలనుగూడా పర్యటనం చేయవలెను. వివేకము శీఘ్రంగాతయారుచేసే అవకాశాన్ని కల్పించుటకుగూడా, తెలంగాణ కమిటీ ఏవి అవసరం. అది వెనుకదానికి సంబంధించిన పుర్యోగులను వేరేపనులకు పిలిపించడం. అట్టి ఉన్న, కమిటీనే పూనరకరణం జరిగింది. వ్యక్తిగత సంబంధమైన బాధకాలు మన ఆశయాలనే మైమర్చ చేయడం శోచనీయమైన విషయం.

కార్యదర్శి.

దక్షిణభారత ఆదివాసి సేవాసంఘం.

### క్రైస్తవుల పరిస్థితి

అయ్యా!

భారత క్రైస్తవులకు, హరిజనులవలనువారికి లోబడ ప్రతిలోపనములు. సంబంధ బాంధవ్యములు అపూర్వకముగానున్నవి. అట్టితో ప్రభుత్వము పౌకర్యములు గల్పించుటవల్ల వారికి మాకు భేదమువా టింప పాడిగాదు. ఉన్నతపాఠశాలలలో మా పిల్లలవద్ద పూర్తి జీతములు వసూలు చేయుచున్నారు. వారి పిల్లలకు నాల్గవవంతు జీతము చే నిర్ణయించినారు. కొద్దికాలముక్రితం కాంగ్రెసుప్రభుత్వంవారు మాకు 20% టెక్నికల్ సైన్సులు యివ్వవలసినదిగా ఉత్తర్వులు కొన్ని జి.వో.లలో ప్రకటించియున్నారు. కాని అయ్యవి యింతవరకు అమలుజరుపబడలేదు. మాగ్రామమునకు పడమరగా కొంపేరు చెర్వుయొక్క (వార) క్రింద మా కులస్తులు చాలమంది చాల సంవత్సరములుగా భూములు సాగుచేయుచున్నారు. ఆ భూములను మిరిబరివగైరావారికి ప్రత్యేకింపక యిచ్చిన పిమ్మటనులనే యిప్పించవలెనని కోరుచున్నాము. ఈ ప్రాంతములో వాసముచేయు మావారిలో 80% వ్యవసాయంగివలనే జీవనోపాధిగా కల్గియున్నారు. కావున వారి యభివృద్ధికి మిత్రమై పీఠాంలో నొక ఇండస్ట్రియల్ స్కూలును స్థాపించవలసినది.

[పేరాం] టి. యల్. డేనియల్.

### ప్రజామంత్రుల పర్యటన

అయ్యా.

పల్లెటూళ్ళలో ప్రజామంత్రుల పర్యటన చాలా అవసరం. మంత్రులు జిల్లాలలో సంచారము చేయునప్పుడు కేవలము ప్రయాణసౌకర్యములు బాగావున్నప్రదేశములకు వెళ్లుచున్నట్లున్నది. పెద్దప్రాంతాల్లోవారి పర్యటనము ప్రజలయిక్కట్లు విచారించి తెలుసుకొనుట చాల అవసరము. గుంటూరుజిల్లాకు ఎందరు మంత్రులువచ్చినను పట్టణాలకువచ్చి తిరిగిపోవుచున్నారు. కాని, పెద్దతాలూకాలకు వచ్చి వారి యిబ్బందులు పరిశీలించడంలేదు. వారు ప్రత్యేక సంచార కార్యక్రమము వేసికొని వెనుకబడిన తాలూకాలప్రజల యిక్కట్లు విచారించి తెలిసికొనుచు వారికి తగిన పరిహారములు ఆలోచించుట అవశ్యకము.

పచ్చిపులుసు వెంకటేశ్వర్లు.

అధ్యక్షుడు, విద్యార్థికాంగ్రెసు, చీమకుర్తి.

### కంట్రోలు వస్తువుల పంపిణీ

అయ్యా,

కంట్రోల్ వస్తువులు, ఇతరవ్యవసాయ పనిముట్లు, ఎరువులు మొదలగు వస్తువుల పంపకము జరిగినప్పుడు తాలూకాకమిటీవారు ఆయాగ్రామములకు నిర్ణీతమైన కోటాలను రవాణాచేసిన వెంటనే గ్రామకమిటీ ప్రెసిడెంట్లకు తెలుపుటలేదు. సకాలములో తాలూకాకమిటీవారు గ్రామకమిటీవారికి పంపకము యొక్క లిస్టులను అందచేయని కారణంచేత, అలక్ష్యముగా గ్రామకమిటీ ప్రెసిడెంట్లకు తెలియుట. వినవచ్చును రైతులకు యిచ్చు అగ్రికల్చరల్ ఆఫీసులో అవసరకాలము మించిపోయినతర్వాత అక్కరలేని మురిగిపోవుట జరుగుచున్నది. ఈ పద్ధతి రైతులకు చాల యిబ్బందిని కలిగించుచున్నది. సైగా

## చిత్రజగత్తు

—టార్చి

నేటి మన తెలుగుసినిమాలు విచిత్రంగా, విస్తారంగా తయారైంది. కాదు - 'సెన్సూర్'గా తయారైందంటే యింకా బాగుంటుంది. చెన్నపట్నం

కాలము మించిపోయినతర్వాత వచ్చిన వస్తువులను అగ్రికల్చరల్ ఆఫీసరువారు ఇన్‌వాలిడ్ చేయుటయు జరుగుచున్నది. కనుక ఈ అవకతవకలు లేకుండ ఉండుటకై - తాలూకా కమిటీవారిచేత పంపకము అయిన వస్తువులను రవాణాచేసిన అవ్వుడప్పుడే గ్రామకమిటీ ప్రెసిడెంట్లకు తెలుపుటకుగా తాలూకా కమిటీవారిని వత్తిడిచేయవలసినదిగా కోరుచున్నాను.


కొండూరు లక్ష్మీకాంతశర్మ,

నాగమాంబాపురం.

"హూవేజా"వరకుంది ఎంత మహాసన వస్తాంటుందో అంత నవా వన మాంటకంతుంది - వుర్లాండ్స్ నుంచి యావదాంధ్రానికి కొనుతూంది. అందరూ ప్రొడ్యూసర్లే అందరూ యాక్టర్లే అందరూ డైరెక్టర్లే. కొంతమంది డైరెక్టర్ల సంగతి మరీ ఘోరంగావుంది. చిత్రపరిశ్రమనీ, కళాశయాన్నీ ఏనాడో దొంగబుతోరి యివ్వడు మరీ విరమరిగి గూండాల్లా తయారయ్యారు. నిన్నా మొన్నా వచ్చిన మన "ఆ మోహ - అద్వితీయ - అనన్యసామాన్య - నాక్సిస్ హిట్స్"లో ఎక్స్‌ట్రార్డినరీ బందావేషం - అంతే చిత్రంలో రాజాగారి దివాణంముందు పాహా హుషారెక్కలి - ఒకపోతెంతో వేసి అట్టాలుంది సాహేబులిన్ని మెప్పించిన నటశేఖరులంతా యిలా చూచేటప్పటికి అలా (డైరెక్టర్లయి వచ్చేస్తున్నారు. ప్రకటనల్లో మాత్రం) వీళ్ల వీళ్లచేతుల్లోదిక్కు పల్లెటూరి అంటేరా ప్రొడ్యూసర్లను డైరెక్టునేస్తూంటారే కాని చిత్రాన్నికాదు స్టుడియోలో బెక్నీషియన్లకు అందాలిచ్చి యీ డైరెక్టర్ మహాశయులు "మా ప్రొడ్యూసర్నుండి నన్ను డైరెక్టర్‌షిప్ ఆరి పిలుస్తూంటారేం!"అని ప్రాధేయపడి చిత్రాన్ని పూర్తిచెయ్యమంటూంటారు. పోనీ పిలాగో అ పొరించి ఏదో తయారుచేశారయ్యా అంటే ఆ వచ్చేచిత్రం - మూడకంట్లరేపు నాశాయంటా, యిన రెండ్లరేపు నాశాయంటా - దారుణంగా వుంటుంది. మరి, యీలాంటి డైరెక్టర్లు నిజమైతే మన చిత్రాలు యీలా ఏడవకేంచేస్తాయి? ఓనమాలు రానివాళ్లో అయ్యవార్ని తన్నేసి బదిమానుకున్న యిద్యాలులంటా మొన్న నైట్ చెన్నపట్నంచేరి. నిన్నతెల్లారి వరకు పిలింలో యాక్టు చేసేసి. యీరోజు తెల్లవారేప్పటికి డైరెక్టర్లయి పత్రికల ప్రంటుపేజీలమీద కూచుంటున్నారు. పోనీ, యీ మహాత్ముల తీసిన పిలిముల్లో ఏది అనుకోదగ్గ చిత్రమో వాళ్లనే చెప్పమనండి. నేనూ మొన్న మా వూళ్ళో కిరాంగి యేకరం వేశాను. అంతకు ముందో వారు సాకత్తిప్పడి యేకరంవేశాను. కిస్తుడికోసం కష్టపడి అందుకోనం నేనూ రేపు ఓ పిక్చరునుతీసి గూప్పుడు వేసేస్తా. చూడండి! ఎదురుచూడండి! అంధ్రులంచిత్రకళ - చిత్రవిచిత్రకళ - ప్రేతకళ.

D. C. M. 91.



పొగాకు మీ పంటలకు అధిక ఆదాయము నొనగూర్చును. కాని ఏటేట పొగాకు నాటడమువల్ల భూమియొక్క లవణసారములు తగ్గిపోయి హీనజాతి మొక్కలు మొలుస్తాయి. అందుచే

కోల్పోయిన లవణసారములను తిరిగి జనగూర్చుటకై భూమికి డి. సి. ఎమ్. సూపర్ ఫాస్‌ఫేటువేసి వేరులకు బలమునూ విశేష ఆకుల సమృద్ధియూ కలుగజేయుడు.

మీ భూమిని అధిక సారవంతంగా చేయటానికి

డిసిఎమ్

సూపరు ఫాస్‌ఫేట్లు

ధాన్యములు, ఆపరాలు, వరి, టీ, కాఫీ, రబ్బర్, చెరకు, అలుమొంపలు పండ్లు, కూరలు, పశుగ్రాసములు, దుంపకూరలు పండించే భూములకు డి. సి. ఎమ్. సూపర్‌ఫాస్‌ఫేటు ముఖ్యంగా సిఫారసైనది.

మీ భూమిని అధికసారవంతం చేయుడు.

సూపర్ ఫాస్‌ఫేటును గురించిన వివరాలకు ధరలకూ

ఈక్రింది అడ్రెసుకు వ్రాయుడు:

డి. సి. ఎమ్. కెమికల్‌వర్క్సు, పోస్టుబాక్సు నెం. 211 నజాఫుర్‌రోడ్డు, ఢిల్లీ.

Printer, Publisher & Managing Editor N. V. Rama Naidu, Zamin Ryot Power-Press 176 Danduvari St. & 99 Thipparajuvari St., Nellore.